విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 3, మార్చి 2024

ఏపీకి ప్రత్యేక హోదా ఇండియా కూటమితోనే సాధ్యం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున..

మాట్లాడుతున్న నాయకులు ..

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే ఇండియా కూటమి బలపడాలని, బీజేపీ గద్దె దిగాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగార్జున పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ నాయకులతో కలిసి ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మేము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు ఇస్తామని చెప్పి, అధికారంలో వచ్చి పది సంవత్సరాలు అయినప్పటికీ హోదా విషయం పక్కన పెట్టి ప్యాకేజీ అంటున్నారన్నారు. ప్యాకేజీ అయినా ఆంధ్ర ప్రదేశ్‌కు సరిగా ఇస్తారు అనుకుంటే ప్యాకేజీ లేవు, సరైన నిధులు లేవు, ప్రస్తుతం రాష్ట్రం అన్ని రకాలుగా నష్ట పోయిన కేంద్రం తిరిగి చూడడం లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మేము అధికారం లోకి వస్తే కేంద్రం మెడలు వంచి హోదా సాధిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి హోదా గురించి మాట్లాడిన పాపాన పోలేదన్నారు. ప్రజానీకం అడిగినంత ఎంపీలు ఇచ్చారని, ఎమ్మెల్యేలు ఇచ్చారు కానీ కేంద్రంతో ఎవరు గట్టిగా మాట్లాడడం లేదన్నారు. కొత్త పరిశ్రమలు, కొత్త ప్రాజెక్టు నిర్మాణాలు లేవని, ఉన్న పరిశ్రమను కేంద్రం ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడానికి సిద్ధ మయిందన్నారు. కరువు కాటకాలతో రైతన్న దిక్కుతోచని పరిస్థితిలో బిక్కుబిక్కుమంటూ పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్తున్న పాలకులకు పట్టడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హోదాలతో సాధ్యమని, అందుకే ఇండియా కూటమి బలపడి విజయకేతనం ఎగురవేయాలని, మోడీ.. ఆంధ్రను ఢిల్లీని తలదన్నేలా తీర్చిదిద్దుతామని చెప్పారన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కడప ఉక్కు పరిశ్రమ తీసుకువస్తానని చెప్పారని, గోదావరి జిల్లాలో పెట్రోల్, కెమికల్ యూనివర్సిటీ తెస్తామని చెప్పిన మాటలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. కార్యక్ర మంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కోట్రెష్, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నర్సింహులు, తిప్పేస్వామి, ఎన్ఎఫ్ఐడబ్ల్యు మహిళా పట్టణ కార్యదర్శి పార్వతి, ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

హంతకులు పాలకులుగా పనికి రారు..

- బీజేపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయ్... సీపీఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్..

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన హంతకులుగా ఉంటూ బెయిల్‌పై బయట ఉండతాన్ని తీవ్రంగా ఖండించారు.. జగన్మోహన్ రెడ్డి భగవద్గీత, బైబిల్, కురాన్ల సాక్షిగా పరిపాలన చేస్తానన్నాడు.. అధికారంలోకి వచ్చిన తర్వాత నా అక్క,చెల్లెలు అంటూ చాలా సందర్భాల్లో సంబోధించారని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు.. శనివారం ఆ పార్టీ శ్రేణులతో కలిసి నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. జాఫర్ మాట్లాడుతూ మార్చి 15వ తేదీ నాటికి వివేకానంద రెడ్డి హత్య జరిగి ఐదేళ్లు అవుతున్న చాలా అన్యాయమైన విషయం ఏమిటంటే తమను అడ్డుకున్న వారే విడుదలయ్యారు.. హంతకులు మా చుట్టూ మా దగ్గరే ఉన్నారన్నారు.. హంతకులు పాలకులుగా ఉండకూడదు అంటున్నారు.. వైయస్ రాజశేఖర్ రెడ్డికి స్వయాన సోదరుడు వైయస్ వివాకానందరెడ్డి ప్రజల మనిషి మరీ దారుణంగా గొడ్డలితో చంపిన వాళ్ళు వారి వెనుక ఉండి ఇదంతా నడిపించిన వారు ఇవాళ అధికారంలో పార్లమెంటు, శాసనసభలో ఉన్నారంటేవాళ్లకు నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. అందుకే రాజకీయ పార్టీలు రాజకీయాలకు అతీతంగా కామ్రేడ్ నారాయణ, కామ్రేడ్ రామకృష్ణలు అన్నీ రాజకీయ పార్టీలు సునీతకి సపోర్ట్ చేశాయని గుర్తు చేశారు.. కర్నూలులో ఏం జరిగిందో అందరికీ తెలుసు అన్నారు.. ఒక కేసులో అనుమానితుడిని అరెస్టు చేయడానికి సిబిఐ రెండు రోజులు వేచి చూసిన ఘటనను మనం దేశంలో ఎక్కడా చూసి ఉండమన్నారు. స్థానిక పోలీసుల సాయం కోరితే వారు సహకరించలేదన్నారు. రెండు రోజుల తర్వాత సిబిఐ ఉత్త చేతులతో వెనుతిరిగి వెళ్లిపోయారని దుమ్మెత్తి పోశారు. వివేకానందరెడ్డి హత్య కేసులో ఉన్న హంతకులను అరెస్టు చేయలేకపోతే రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల ప్రజలకు ఏ రకంగా న్యాయం చేస్తారని సూటిగా ప్రశ్నించారు. శ్రీకృష్ణదేవ రాయుల విశ్వవిద్యాలయంలో 58 ఎకరాల పది సెంట్లు స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు,ప్రభుత్వ ఇతర కార్యక్రమాలకు అప్పజెప్పడం సరి కాదన్నారు. 4వ తేదీ వికె భవనంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించబోతున్నామని కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ హాజరవుతారని తెలియ జేశారు కార్యక్ర మంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణ స్వామి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

జీతాల పెంపదలపై హర్షం..

విశాలాంధ్ర-పామిడి: ఇటీవల విడుదల చేసిన మున్సిపల్ శాఖ మంత్రి ఆది మూలపు సురేష్ మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు జీతాల పెంపదలను స్వాగతిస్తున్నామని మున్సిపల్ కార్మిక సంఘం జేఏసీ గుంతకల్ మునిసిపల్ పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు వీరభద్ర స్వామి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ 21 డిమాండ్లతో 16 రోజుల సమ్మె ఫలితంగా 7 డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఇంజనీరింగ్ వర్కర్స్ సంబంధించిన సమస్యలను అధ్యయనం చేయడానికి 10వ తేదీ వరకు గడువు తీసుకున్నారని వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. పర్మినెంట్ ఉద్యోగులకు సంబంధించిన లీవు, ఎన్‌కాష్‌మెంట్,19 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి వాటి వెంటనే పరిష్కరించాలని కోరారు. స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్ కూడా జీతాల సకాలంలో ఇవ్వాలని, క్లాత్ డ్రైవర్ల జీతాలు మునిసిపల్ అధికారులే చెల్లించాలని, సరెండర్ లీవ్‌లు జిపిఎఫ్ల పెండింగ్‌లను పరిష్కరించాలని కోరారు.

అక్క, చెల్లెమ్మలకు ఇంటి స్థలం

విశాలాంధ్ర- రాప్తాడు: గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన నిరుపేద అక్క చెల్లెమ్మలకు నవరత్నాలు పేదలందరికీ ఇంటి స్థలాన్ని శాశ్వత హక్కుగా రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు ఇవ్వడం ఆనందదాయకంగా ఉందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం రిజిస్ట్రేషన్ ఇంటి పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలోని ప్రతి మహిళను తన అక్కచెల్లెలుగా భావించి 31 లక్షల మందికి ఇంటి పత్రాలు పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టాడన్నారు. గతం లో ఉన్న సీఎం డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి పూర్తిగా విస్మరించారన్నారు. చంద్రబాబు మహిళలను కేవలం ఓటు బ్యాంకుకు పరిగణించారు తప్ప కుటుంబంలో మహిళ ఎదగాలనే ఆలోచన ఏనాడూ చేయలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, ఇంచార్జి ఎంపీడీఓ నరసింహారెడ్డి, ఇంచార్జి తహశీల్దార్ సురేష్, కన్వీనర్ జూటూరు శేఖర్, ఎన్నికల ఇంచార్జి చిట్రెడ్డి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

రా.. కదలిరా.. సభకు తరలివెళదాం

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: ఈ నెల 4వ తేదీన పెనుకొండ సమీపంలో జరగనున్న రా.. కదిలిరా... సభకు టిడిపి కార్యకర్తలు భారీ స్థాయిలో తరలిరావాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. శనివారం అనంతపురంలోని తన నివాసంలో నియోజకవర్గం టీడీపీ నాయకులతో కలసి ఆమె మాట్లాడుతూ పెనుకొండ కియా సమీపంలో మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ సభ ఉంటుందని, సభలో జిల్లాను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించి ఎన్నికల్లో గెలుపు తర్వాత చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తారన్నారు. రాప్తాడు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో కుంటిమద్ది రంగయ్య, పంపు కొండప్ప, సుధాకర్, నెట్టెం వెంకటేష్, రామమూర్తి,శ్రీనివాసులు, పరంధామయాదవ్ సర్పంచులు పాల్గొన్నారు.

పోలీస్ బందోబస్తులో ఎస్కేయూ పాలకమండలి సమావేశం..

అక్రమ ప్రమోషన్లను రద్దు, నియామకాల రోస్టర్ విధానం భూమి బదలాయింపుపై వామపక్షా విద్యార్థుల సంఘం నిరసన

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఆదివారం పాలకమండలి సమావేశం పోలీసుల బందోబస్తు నడుమ నిర్వహించే పరిస్థితి నెలకొన్నది. అవినీతి అక్రమాలు, విశ్వవిద్యాలయ భూమి ఐదెకరాల భూమి, అక్రమ ప్రమోషన్లు ఆమోదం తెలిపేందుకు సమావేశం అయ్యారని తెలుసుకున్న వామపక్ష విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టాయి. అనంతరం వినతిపత్రాన్ని ఇవ్వడానికి వెళ్తున్న నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈసీ మీటింగ్‌కి పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసుకొని ఈసీ మీటింగ్ జరపాల్సిన పని ఏముం దని విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షు, ప్రధాన కార్యదర్శి రమణయ్య కుల్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమన మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యానికి 500 ఎకరాల భూమి ఉండగా, అందులో 150 ఎకరాలు భూమి ఆక్రమ ణలకు గురికాకుండా యూనివర్సిటీ చుట్టూ గతంలోనే ప్రహరీగోడ నిర్మించారు. కొంత కాలంగా జగనన్న కాలనీ పేరుతో భూకబ్జాకు వైసిపి నేతలు కుట్ర చేశారు. యూనివర్సిటీ కాంపౌండ్‌లోని 5 ఎకరాల భూమిని స్థానిక వైసీపీ నేతలు కబ్జా చేశారు. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ వెనుక భాగంలో కాం పౌండ్ లోపల ఉన్న స్థలాన్ని చదును చేసి, కంచె వేసి ఆక్రమించారు. యూనివర్సిటీ ప్రధాన గేటు నుండి జెసిబిలు, ట్రాక్టర్లు, పనివారు లోపలికి వస్తున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. గత వైస్ ఛాన్సలర్ రామకృష్ణారెడ్డి హయాంలోనే యూనివర్సిటీలో భూఆక్రమణలకు ప్రయత్నాలు జరుగగా, పాలక మండలి తిరస్కరించింది. స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యే ఒత్తిడితో యూని వర్సిటీ ప్రహరీ లోపలవున్న ఐదెకరాల భూమిని ఆక్రమించారని విద్యార్థి సం ఘాలు, రాజకీయ పార్టీల నుండి తీవ్ర నిరసన రావడంతో ప్రభుత్వం భూమినీ స్వాధీనం చేసుకునే ఆలోచన విరమించుకున్నారు. ప్రస్తుతం 5 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించడానికి ప్రతిపాదిస్తూ అజెండాలో చేర్చడం జరిగింది. ఈ ప్రతిపాదనను నిర్ద్వందంగా తిరస్కరించాలన్నారు. సెంట్రల్ లైబరీలో ఎంట్రీ లెవల్ ప్రొఫెషనల్ పోస్టు, జూనియర్ లైబ్రరీ అసిస్టెంట్ పోస్టులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి వైస్ చాన్సలర్స్ నియామకాలు చేపట్టారన్నారు. నిరుద్యోగులకు రిజర్వేషన్ వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగింది. గత వైస్ ఛాన్సలర్ జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రఘోత్తమరెడ్డికి అక్రమంగా జూనియర్ లైబ్రరీ అసిస్టెంట్ పోస్ట్ ఇవ్వటమే కాక రెండేళ్ల వ్యవధిలోనే మధ్యలో రెండు క్యాడర్లు జంప్ చేసి అసిస్టెంట్ రిజిస్ట్రార్ పోస్టుకు సమానమైన లైబ్రరీ అసిస్టెంట్-గ్రేడ్..1 పోస్టుకు పదోన్నతి కల్పించారు. పదోన్నతిని రద్దు చేయాలని గత వైస్ ఛాన్సలర్ హయాంలో జి.ఓ203ను అమలు చేయడంలో, హైకోర్టులో కేసులు పరిష్కరించడానికి దశాబ్దాల తాత్సారం చేసిన యూనివర్సిటీ ఉన్నతాధికారులు, 21మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కోసం ఆగమేఘాలపై పాలక మండలి సమావేశాన్ని జి.ఓ.31ను ఆమోదించి వారికి నూతన పేస్కేల్ అమలుచేసి తరువాత బకాయిలు చెల్లించారు. యు.జి.సి. 10వ ప్రణాళికలో నియమితులైన అసిస్టెంట్ ప్రొఫసర్లకు నిబంధనలకు వ్యతిరేకంగా కేరియర్ అడ్వాన్స్మెంట్ స్కీం ద్వారా ఇంట ర్వ్యూలు జరిపి అసోసియేట్ ప్రొఫసర్లు ప్రమోట్ చేశారన్నారు. హైకోర్టులో విచారణ పూర్తికాకుండానే 16 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌కు అసిస్టెంట్ ప్రొఫెసర్ సీనియర్ స్కేల్ ఇవ్వడానికి అజెండాలో ప్రతిపాదన పెట్టారు. గవర్నర్ విచారణ చేపట్టా లని ఆదేశించారన్నారు. ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్, ఉమా మహేష్ నాయకులు,వంశీ రారాజు పవన్, ఆనంద్, ప్రసన్న, అనిల్ ఎస్ఎఫ్ఐ నాయకులు భీమేష్, శివ ఏఐఎస్ఏ నాయకులు రాజు నాయక్ వంశీ కృష్ణ యమన్న పాల్గొన్నారు.

ఏపీకి ప్రత్యేక హోదా.. కాంగ్రెస్ ప్రకటనపై హర్షం

మాట్లాడుతున్న కాంగ్రెస్ వామపక్షాల నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొదటి క్యాబినెట్ సమావేశం లోనే ఆంధ్రప్రదేశ్‌కు పది సంవత్సరాలు పాటు ప్రత్యేక హోదా కల్పించేందుకు నిర్ణయం తీసుకుంటామని తిరుపతిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో రాజస్థాన్ డిప్యూటీ సీఎం సచిన్ పైలెట్, పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రకటన చేయడం పట్ల ఉరవ కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొడపాటి రామా నాయుడు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఉరవకొండలో సీపీఐ, సీపీఎం నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లా డుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చిన బీజేపీ, ప్రత్యేక హోదా సాధిస్తామని చెప్పిన టీడీపీ, వైసీపీ పార్టీలు ఆంధ్రప్రదేశ్ ప్రజలను నిలువునా మోసం చేశారని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాకపోవడం వల్ల పరిశ్రమలు రాక నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఉరవకొండ నియోజకవర్గానికి కూడా పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. దేశాన్ని ఆర్థిక దివాలా తీయించిన బిజెపిని రాష్ట్రాన్ని అప్పులుపాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపిని వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్, వామ పక్ష పార్టీల ఇండియా కూటమిని రానున్న ఎన్నికల్లో గెలిపిం చాలన్నారు. సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తలారి మల్లికార్జున, సిపిఎం పార్టీ కార్యదర్శి మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సోనియా సీన, ఇంద్రావతి ఓబులేసు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, వజ్రకరూరు కార్యదర్శి శ్రీకాంత్ వర్మ, ఉరవకొండ పట్టణ అధ్యక్షులు సుధాకర్ వీరితో పాటు కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం తక్షణమే జమచేయాలి

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్

విశాలాంధ్ర-యాడికి: ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం విడుదల చేసి తక్షణమే రైతుల ఖాతాలలో జమ చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాముడు యాదవ్ అన్నారు. పెద్దవడుగూరు మండలం కిష్టిపాడు గ్రామంలో వెంకట్ రాముడు యాదవ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2023 ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు పత్తి, వేరుశనగ, మిరప, ఆముదం, కంది, జొన్న, సద్ద, కొర్ర తదితర వాణిజ్య ఆహార పంటలు సాగుచేసి సకా లంలో వర్షాలు లేక పంటలన్నీ ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రైతే దేశానికి వెన్నుముక, రైతు బాగుండాలి రైతులకు అది చేస్తాం, ఇది చేస్తాం అని ఉచిత హామీలే ఇవ్వడం తప్ప రైతును ఆదుకునే నాథుడే కరువయ్యారు అన్నారు. తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి గ్రామాల యూనిట్ ఆధారంగా పంటల బీమాపథకాన్ని వర్తింప చేయాలన్నారు. గ్రామాల నుండి వలసలు అపాలంటే తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని కోరారు. రైతు రుణాలు అన్నీ రద్దుచేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని, పాడి రైతు లకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలని, జాతీయ విపత్తుల నిర్వణ కింద రూ.4 వేల కోట్లు కేటా యించాలని, మద్దతు ధరల స్థిరీకరణ నిధి రూ.3 వేల కోట్లు కేటాయించాలని, విత్తనాలు, ఎరువులు పురుగు మందులు 90 శాతం సబ్సిడీతో రైతులుఅందించాలని, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్‌ను అందిం చాలని, ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచి కూలీ 600 రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి పోలారంగస్వామి, రైతు సంఘం నీయోజక వర్గ అధ్య క్షుడు ఆదినారాయణ రైతు సంఘం నాయకులు నారాయణస్వామి, అల్లాబకాష్ చిరుగుండ్ల వెంకట రాముడు, బద్దెల రామాంజినేయిలు, చింతులకిట్టు, హిమయోసాహెబ్,, నాగరాజు, నారాయణస్వామి, రంగ పాల్గొన్నారు

పోలీసు కుటుంబాల సంక్షేమమే పరమావధి

- అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్ఎన్ అమ్మిరెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: పోలీసు సిబ్బంది పోలీసు కుటుంబాల సంక్షేమమే పరమావధి అని అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి స్పష్టం చేశారు. విధులు పక్కాగా ఎలా చేయిస్తామో వారి సంక్షేమం కూడా చాలా ముఖ్యమన్నారు. పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు బాగుంటేనే పోలీసు వ్యవస్థ బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సంకల్పంతో పోలీసు సంక్షేమంలో భాగంగా నూతనంగా నిర్మించిన మరియు పునరుద్ధరించిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను జిల్లా ఎస్పీ గారితో కలిసి డి.ఐ.జి గారు ప్రారంభించారు. ఇండోర్ స్టేడియం పునరుద్ధరణలో భాగంగా స్టేడియం పైభాగంలో సిమెంట్ రేకులు తొలగించి ఇనుప రేకులు, పెయింటింగ్, లైటింగ్ మరియు ప్రాంగణమంతా సిమెంట్ ఫ్లోరింగ్ పనులు కొత్తగా చేపట్టి పూర్తి చేశారు. పునరుద్ధరించిన ఇండోర్ స్టేడియంను ఎస్పీతో కలసి డి.ఐ.జి ఓపెన్ చేశారు. అదేవిధంగా పోలీస్ యూనిట్ ఆసుపత్రి పునరుద్ధరణ పనులలో భాగంగా నూతన ట్రెడ్ మిల్ మిషన్, 20 నూతన బెడ్స్, పురుషులకు మరియు మహిళలకు ప్రత్యేక బెడ్స్ కల్గిన ఏ.సీ వార్డు, లివర్, కిడ్నీ ఫంక్షనింగ్ టెస్టులు, జాండీస్, హిమోగ్లోబిన్, షుగర్ పరీక్షలు నిర్వహించే పరికరాలు నూతనంగా ఏర్పాటు చేశారు. రెన్నోవేషన్ చేసిన పోలీస్ యూనిట్ ఆసుపత్రిని ప్రారంభించారు. జిల్లా పోలీస్ ట్రాన్సుపోర్ట్ విభాగం ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన ఎం.టి ల్యూబ్రికేషన్స్ స్టోర్స్ భవనాన్ని ఓపెన్ చేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎన్ లక్ష్మీనారాయణరెడ్డి, డీఎస్పీలు జి.వీరరాఘవరెడ్డి, బి.వి.శివారెడ్డి, జి.మునిరాజ (ఏ.ఆర్), ఎస్బీ సి.ఐ జాకీర్ హుస్సేన్, పీసీఆర్ సి.ఐ దేవానంద్, ఆర్ఐలు కె.రాముడు, కె.హరికృష్ణ, పోలీస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని పూర్తి చేస్తాం

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి శనివారం రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్, అసైన్డ్ భూములు, హౌస్ సైట్స్ రిజిస్ట్రేషన్స్, పీంఆర్డీ, ఎన్ఆర్ఈజిఎ- కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీరు, పరిశ్రమల శాఖల్ల- ఎంఎస్ ఎంఈ క్లస్టర్లకు భూ కేటాయింపు, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం, తదితర అంశాలపై కలెక్టర్లతో వీసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యా లయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం.గౌతమి, జెసీ కేతన్ గార్గ్, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని రెండు రోజుల్లోగా డ్రైవ్ పెట్టి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాకు 5 లక్షల 11 వేల ఆరోగ్యశ్రీ కార్డులు రావాల్సి ఉండగా, 1.90 లక్షల కార్డులు ఈ వారంలో జిల్లాకు రావడం జరిగిం దన్నారు. జిల్లాలో 3.50 లక్షల ఆరోగ్యశ్రీ యాప్‌లు డౌన్లోడ్ పూర్తి కావడం జరిగిందని తెలిపారు.

పోలియో వ్యాధిని తరలికొడదాం..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం ఆర్ట్స్ కాలేజీ నుండి సప్తగిరి సర్కిల్ వరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ ఆదివారం జరగే పల్స్ పోలియో కార్యక్రమంపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐసీడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి యుగంధర్, తదితరులు హాజరయ్యారు. జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగరపాలక సంస్థ మేయర్ వసీం మాట్లాడుతూ 0-5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియోను సమాజం నుండి పారద్రోలాలన్నారు. తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 3వతేదీన ఆదివారం జిల్లాలోని 32 మండలాల్లో, 6 మునిసిపాలిటీల్లో మొత్తం 1,785 బూత్ లలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

మెజారిటీ 50వేలకు తగ్గదు



విశాలాంధ్ర-డి.హీరేహాళ్: రాయదుర్గం నియోజకవర్గంలో తాను 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలవబోతున్నానని, అలాగే పదేళ్లకు సరిపడా అభివృద్ధి ప్రణాళికను త్వరలోనే విడుదల చేస్తానని రాయదుర్గం టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఉదయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మురుడి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి దివ్యాశీస్సులతో లాంఛనంగా ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. తాను 2024 -29 మధ్యకాలంలో భైరవాని తిప్ప ప్రాజెక్టు క్రిష్ణ జలాలతో కళకళలాడే విధంగా చేస్తానన్నారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులను కూడా పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. ఉంతకల్లు రిజర్వాయరు పనులను ప్రారంభించడంతో పాటు 2034లోపు ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. వెనుకబడిన గుమ్మఘట్ట మండలాన్ని పచ్చని పైర్లతో కళకళలాడే విధంగా చేస్తానన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సైగా పదోన్నతులు ..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: శ్రీసత్యసాయి జిల్లా పట్నం పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న నూర్ మహమ్మద్ కు మరియు హిందూపురం రూరల్ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న నీలవేణికు హెడ్ కానిస్టేబుల్ నుండీ ఏఎస్సైగా పదోన్నతి లభించింది. ఏఎస్సైలుగా పదోన్నతి పొందిన నూర్ మహమ్మద్‌ను కనగానపల్లికు... నీలవేణిను గుంతకల్లు ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ కు బదిలీ చేశారు. ఈ ఇద్దరు జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమి టీ సభ్యులతో కలసి ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌ని శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో పనిచేస్తూ ఇటీవల అనంతపురం ఏ.ఆర్‌కు బదిలీ అయిన ఆర్ ఎస్ఐ జాఫర్ పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యుడి హోదాలో ఎస్పీని మర్యా ద పూర్వకంగా కలిశారు. కార్యక్ర మంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, జాఫర్, సుధా కర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడులు ఉన్నారు.

KALYANDURGAM MUNICIPALITY

e-Procurement Tender Notice

Tender Notice No,42/2023-24 & 58/ 2023-24 15th FC, MPLADS & GGMP Funds

Name of the Scheme	15th FC, MPLADS and GGMP Funds
No. of Works	17 Nos
Works	Drains Compound Wall, Drilling Borewell and Street Lighting material, park etc
Total Estimated Amount	173.46 Lks
Name and Adress of Concerned Officer	Municipal Commissioner, KalyanaDurgam Municipality, Kalyanadurgam(Further Details can been seen @ e-procurement market place at www.tender.e-procurement.gov.in

వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలి

: మాజీ మంత్రి పరిటాల సునీత..

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: తన తండ్రిని చంపిన వారిని పట్టుకోలేదని.. జగన్ రెడ్డి చెల్లెలు దేశ రాజధానిలో కన్నీరు పెడుతుంటే ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రశ్నించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ సునీత రెడ్డి మాటలు చూసిన తరువాత తనకు చాలా బాధకల్గిందన్నారు. ఒక ఆడ బిడ్డ చేస్తున్న న్యాయపోరాటానికి రాష్ట్రం మొత్తం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అసలు సొంత బాబాయ్‌ని చంపితే.. జగన్ నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పరిస్థితులన్నీ చూస్తే.. రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హతమార్చిందన్న అనుమానాలు కల్గుతున్నాయన్నారు. గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారు అని జగన్‌రెడ్డి అంత కచ్చితంగా ఎలా చెప్పారని ప్రశ్నించారు. సీబీఐ విచారణ పిటిషన్ వేస్తానని సునీతమ్మ అంటే జగన్ ఎందుకు ఆపారని.. దీనిపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వివేకా ఎలా చనిపోయారో జగన్‌కి తెలుసన్న అనుమానం కూడా ఉందని.. దాన్ని ఎందుకు దాచాలనుకుంటున్నారన్నది బహిర్గతం చేయాలన్నారు. హై మీరు ఎలాంటి తప్పు చేయక పోతే.. కర్నూలులో అవినాష్ ను అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించాల్సిన అవసరం ఏముందన్నారు. ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్న అక్క చెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారని నిలదీశారు. విలువలు, విశ్వసనీయత, మాట తప్పను.. మడమ తిప్పను లాంటి సోది మాటలు ఆపి.. వాస్తవాలు బయటకు చెప్పాలని డిమాండ్ చేశారు. వివేకానందరెడ్డి హత్య కేసులో కచ్చితంగా జగన్ పాత్రపై విచారణ జరగాలన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 3, మార్చి 2024

నిండు జీవితానికి రెండు చుక్కలు..

● డిప్యూటీ డీఎంహెచ్ఓ సెల్వియా సాల్మన్...

విశాలాంధ్ర-ధర్మవరం: రెండు చుక్కల మందుతో పోలియోపై విజయం సాధించవచ్చునని డిప్యూటీ డిఎంహెచ్ఓ సెల్వియా సాల్మాన్ తెలిపారు. 3వ తేదీ పోలియో దినంపై ఆసుపత్రి అధికారులు సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలియో రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని, తల్లిదండ్రులను తమ పిల్లలకు రక్షణ కల్పించ డంలో ఎలాంటి తప్పులు చేయవద్దని, పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వాలని, పోలియోపై విజయం సాధించడంలో తల్లిదండ్రులు సహకరించాలని నినదించారు. 0-5 సంవత్స రాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుం దని, నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరమని తెలిపారు. అర్బన్ మున్సిపాలిటీ ఏరియాలో 61 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఉదయం 7 నుండి పోలియో చుక్కలు వేస్తామన్నారు. తమకు అనుకూలమైన కేంద్రాలకు వెళ్లి, పోలియో చుక్కలు వేయించుకోవాలని తెలి పారు. కార్యక్రమంలో పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్.సురేష్ నాయక్, డాక్టర్ శ్వేత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,, వార్డు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిఓలు అన్నా లక్ష్మీనారాయణ, మారుతి అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తి, ఖాళీ జాగా పన్నుపై వడ్డీ మాఫీ

మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: ఆస్తి పన్ను, ఖాళీ జాగా పన్నుపై వడ్డీ మాఫీను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ జీవో 35 ప్రకారం ఆస్తి, ఖాళీ జాగా పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న పాత బకాయిలు పన్నుపై విధించిన వడ్డీని ఏకమొత్తంగా మాఫీ చేయడం జరుగు తుందని తెలిపారు. ఈ వడ్డీ మాఫీ పొందాలంటే పన్ను చెల్లింపు దారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరంతో సహా ఒకేసారి ఏక మొత్తంగా ఈనెల 31వ తేదీ చెల్లించినట్లయితే ఈ వడ్డీ మినహాయింపు వర్తిస్తుందని వారు తెలిపారు. కావున ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వడ్డీ మినహాయింపు లబ్ధి పొందాలని తెలిపారు. పన్ను చెల్లిం పులు పన్నుల వసూలు కౌంటర్‌లో కానీ సంబంధిత వార్డు సచివాలయంలో కానీ చెల్లించవచ్చునని, అంతే కాకుండా పన్నులను ఆన్‌లైన్ ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా, డెబిట్ అండ్ క్రెడిట్ కార్డుల ద్వారా, యూపీఐ ద్వారా కానీ చెల్లించవచ్చునని తెలిపారు. పన్ను చెల్లింపు కేంద్రములు మున్సిపల్ ఆఫీసు నందు లేదా ఎల్సికేపురం సచివాలయము లేదా ఎల్ పి సర్కిల్ (అన్నా క్యాంటీన్), ఎస్బిఐ కాలనీలోని సచివాలయం, పార్థసారథి-2 సచివాలయాల్లో ఉదయం 8 నుండి సాయంత్రం 6 వరకు పని చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని మున్సిపల్ ఆదాయ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

ఓటు హక్కు కల్పించాలి ..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: రాఘవపల్లి గ్రామంలో అన్ని ఆధారాలు ఉన్న వారికి ఓటు హక్కు కల్పించాలని, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ బూదనాంపల్లి పంచాయతీ రాఘవపల్లి గ్రామం సిబిఆర్ ముంపు గ్రామంగా గుర్తింపబడిందని, , ఆ గ్రామంలో ఉపాధి అవకాశాల కోసం బయట ప్రాంతాలు అనంతపురం, బళ్లారి, కర్ణాటకలకు వెళ్లారని, అయితే వలస వెళ్లారనే సాకుతో ఓట్లను తొలగించడం సరైంది కాదన్నారు గ్రామంలో అన్ని ఆధారాలు ఉన్న దాదాపు 80 మంది ఓటర్లు తొలిగించడంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, స్పందించకుంటే ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

పోలియో రహిత సమాజమే ధ్యేయం

విశాలాంధ్ర-ధర్మవరం: పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని మెడికల్ ఆఫీసర్ వి.పుష్పలత తెలిపారు. శుక్రవారం దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో గొట్లూరు గ్రామంలో పల్స్ పోలియోపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రూరల్ పరిధిలో 4,436 మంది ఐదేళ్ల లోపు పిల్లలకు 3వ తేదీ పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. 4,5 వ తేదీల్లో ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని, ఈ మూడు రోజుల్లో నూరు శాతం లక్ష్యాన్ని నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ కళావతి, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు ఆంజనేయులు, చౌడయ్య, బ్రహ్మానందరెడ్డి, సత్యనారాయణ, ఏఎన్ఎం నీరజాక్షి, ఎంఎల్ హెచ్పి అఖిల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన ఆదర్శ దంపతులు

విశాలాంధ్ర-ధర్మవరం : బత్తలపల్లి ఆర్‌డీటీ హాస్పిటల్‌లో అనంతపురానికి చెందిన సిద్దిక తలసేమియా వల్ల రక్తం తక్కువ ఉండడంతో ఓ ప్లస్ పాజిటివ్ బ్లడ్ కావాలని రక్త బంధం ఆర్గనైజేషన్ వారికి సమాచారం అందింది. వీరయ్య, అనితలు వెంటనే రక్తదానం చేశారు. అనంతరం సిద్ధిగా కుటుంబ సభ్యులు వీరయ్యకు అనితకు రక్తబంధం ఆర్గనైజేషనుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనిత నాలుగోసారి, వీరయ్య ఇప్పటివరకు 15 సార్లు రక్తదానం చేశారని, రక్త బంధం ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కన్నా వెంకటేష్ తెలిపారు.

ఆరవ తరగతికి ప్రవేశాలు...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గుట్ట కింద పల్లిలో గల మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశానికి (2024-25) దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ప్రవేశ పరీక్షకు ఎస్సీ ఎస్టీ వారికి 75 రూపాయలు, ఓసి బిసి వారికి 150 రూపాయలు ఉంటుందన్నారు. దరఖాస్తులు ఈనెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 21న ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షా సెంటరు మోడల్ స్కూల్‌లోనే ఉంటుందన్నారు. వివరాలకు 7981171568 కు గాని 6305974274కు సంప్రదించాలని తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్‌ని ఆశీర్వదించండి

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సుధాకర్..

విశాలాంధ్ర-రొళ్ల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాకి గ్రామపంచాయతీ కేంద్రంలో సిడబ్ల్యుసి మెంబర్ మాజీ మంత్రి మాజీ ఏపీసీసీ అధ్యక్షుడు ప్రస్తుత సిడబ్ల్యుసి సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరికెర సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. సుధాకర్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయతగా పలకరించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. మడకశిరలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ మళ్లీ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎన్ మూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌడప్ప, మడకశిర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంజునాథ్, బూదిపల్లి నాగభూషణ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అన్వర్, మాజీ సర్పంచ్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆవినకుంట సతీష్, బ్యాడగేరి పరమేష్, కాకి మూర్తి, శేషాద్రి, కొంకల్లు శివన్న, రామలింగప్ప, దొమ్మరహట్టి రామప్ప, రాజప్ప పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంపై ర్యాలీ

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని అన్ని వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలలో చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీతో పాటు మానవహారం ఏర్పాటు చేశారు, పుట్టిన చిన్నారుల నుండి 5 సంవత్సరముల లోపు చిన్నారులకు వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని నిండు జీవితానికి రెండు చుక్కలు అంటూ నినాదాలు చేశారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎంకే. శృతి వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఎమ్మెల్ హెచ్ పి లు, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

లీగల్ మెట్రాలజీ శాఖ ఆధ్వర్యంలో మెరుపు దాడులు

విశాలాంధ్ర-గుడిబండ : అమరపురం, గుడిబండ, అగలి మండలంలో పలు గ్రామాలలో లీగల్ మెట్రాలజీఇన్స్పెక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ చౌక దుకాణాలు, ఫెర్టిలైజర్ దుకాణాలలో లీగల్ మెట్రాలజీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ అధికారి శివశంకర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రేషన్ దుకాణాలలో రేషన్ బియ్యం తదితర వస్తువులు సక్రమమైన పద్ధతిలో అందజేయకుండా ఉన్న ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తున్నట్లయితే లీగల్ మెట్రాలజీకి సంప్రదించాలని వారన్నారు. మూడు రేషన్ దుకాణాలలో రేషన్ బియ్యం సక్రమంగా అందచేయకపోవడంతో ప్రజల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే ఫెర్టిలైజర్ షాపులో ఎంఆర్‌పికన్నా అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేయడం జరిగినది.

ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా తనిఖీలు చేశారు.ప్రభుత్వ నిబంధనలకు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ చౌక దుకాణాలలో గాని, దుకాణాలలో గాని ఏదైనా సమస్యలు ఉంటే లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ గారికి సమాచారం అందించాలని వారు తెలిపారు.. రేషన్ షాపు దుకాణాల్లో కానీ, దుకాణాలలో గాని తూనికలలో ఇబ్బందులు ఎదురైతే 7989005014 ఈ నెంబరు సమాచారం అందించాలని వారు తెలిపారు.

వివేకా హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరపాలి

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్ రెడ్డి పాత్రపై విచారణ జరగాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాబాయిని చంపిన అబ్బాయిని ముఖ్యమంత్రి ఎందుకు వెనకేసుకొస్తున్నాడో సమాధానం చెప్పాలన్నారు. గొడ్డలి పోటుతోనే బాబాయ్ చనిపోయాడని జగన్మోహన్ జగన్ రెడ్డి అంత ఖచ్చితంగా ఎలా చెప్పాడన్నారు. సిబిఐ విచారణ సునీతమ్మ వేస్తానంటే జగన్మోహన్ రెడ్డి వద్దని ఎందుకు చెప్పారన్నారు. రాజకీయ లబ్ధికోసం వైఎస్ వివేకానంద రెడ్డిని జగన్ ముఠానే హత మార్చారన్నారు. సీఎం అయిన తరువాత జగన్ రెడ్డి సీబీఐ విచారణ పిటిషన్‌ను ఎందుకు వెనక్కి తీసుకున్నారన్నారు. తన తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే తమ్ముడిని సీబీఐ అరెస్ట్ చేయకుండా జగన్ ఎందుకు అడ్డుపడ్డారన్నారు. హై ప్రొఫైల్ కేసులో కూడా ఇంత జాప్యానికి జగన్ రెడ్డే కారణం అని సునీతమ్మ చెప్పారన్నారు. నిజం బయటకు రాకుండా సీఎం జగన్ రెడ్డి ఆపుతున్నారన్నారు. కర్నూలులో అవినాష్‌ను అరెస్టు చేయ దానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించింది వైసీపీ నేతలేనన్నారు. ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు జగన్ కు కనీస అర్హత కూడా లేదన్నారు. ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారన్నారు. సునీతమ్మ చేస్తున్న న్యాయపోరాటంలో ఆమెకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. సునీతమ్మ న్యాయపోరాటానికి 5 కోట్లమంది పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలన్నారు. జగన్‌రెడ్డిని సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలి. అనీ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

టీడీపీ పార్టీ జెండా కట్టాడని సీఐ కొట్టడం అన్యాయం

-ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం
- పోలీసుల తీరు మార్చుకోవాలి ...
- మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని జీనవాండ్లపల్లి గ్రామంలో తెలుగుదేశం కార్యకర్త హనుమంతు అను వ్యక్తి ఇంటిపై టిడిపి జెండా కట్టాడని ఒక పోలీస్ అధికారి గోరంట్ల సీఐ నిర్దాక్షిణ్యంగా పోలీస్ స్టేషనుకు తీసుకెళ్లి తొక్కికొట్టి అతనిపై అక్రమ కేసు పెట్టడం అన్యాయమని మాజీ ఎంపీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కృష్ణప్ప అన్నారు. శనివారం సాయంత్రం గోరంట్లలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ రాకమునుపే వైసీపీకి తొత్తుగా తెలుగుదేశం పార్టీ జెండాలే ఉండనివ్వకుండా చేయాలని ఉద్దేశంతో గోరంట్ల సీఐ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, దీనిపై పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల కమిషన్ అధికారులు దీనిపై సమగ్రమైన విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్‌కు, ఉన్నతాధికారులకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేస్తామని, ఇలాగే కొనసాగితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు, ఈనెల 4వ తేదీన సోమవారం మధ్యాహ్నం మాజీ ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పెనుగొండ పర్యటనకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

రూఫ్ టాప్ సోలార్ ప్యానల్ ద్వారా సబ్సిడీ పొందండి..

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రధానమంత్రి సూర్య ఘర్ ముక్త్ బిజిలి యోజన.. రూఫ్ టాప్ సోలార్ ప్యానల్‌పై సబ్సిడీ పొందే అవకాశం ఉందని అనంతపురం రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.గంగాధర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముత్తు బిజిలి యువజనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని దీని ద్వారా సబ్సిడీ ధరకే ఇంటి పైకప్పు పై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. పథకాన్ని ధర్మవరం పట్టణ ప్రజలు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవచ్చని, ప్రతినెల వేల రూపాయలు కూడా ఆదా అవుతుందన్నారు. కిలో వాట్ సోలార్ ప్యానెల్ సిస్టంకు కేంద్ర ప్రభుత్వం రూ.30 వేల సబ్సిడీ, రెండు కిలోవాట్ల ప్యానల్‌కు రూ.60 వేల సబ్సిడీ, మూడు కిలోవాట్ల సోలార్ ప్యానల్ సిస్టంకు రూ.78 వేల సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. లోను కోసం సామాన్య ప్రజలు ఎలాంటి పూచికత్తు సమర్పించాల్సిన అవసరం లేదని, సబ్సిడీ కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనరసింహారెడ్డి, ఏఈలు నాగభూషణం, కొండారెడ్డి, జానకి రామయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి ప్రయాణికులు సహకరించాలని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. శనివారం ధర్మవరం- పులివెందల రూట్‌లో లక్కీ డిప్ లాటరీ ప్రయాణికుల సమక్షంలో తీసి విజేతలకు బహుమతులను డిపో మేనేజర్ పంపిణీ చేశారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ మొదటి బహుమతి శ్రీనివాసులు -పులివెందుల, రెండవ బహుమతి షరీఫ్-వెలి దండ్ల, మూడవ బహుమతి వినోద్ కుమార్-పార్లపల్లి లక్కీ డీపులో విజేతలు అయినారని తెలిపారు. ప్రయాణికుల సంక్షేమమే మా ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశులు, ఆఫీస్ సూపర్డెంట్ ప్రేమ్‌కుమార్ అసోసియేషన్ నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోండి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలో కొన్ని హాస్పిటల్ లో మెడికల్ మాఫియాగా తయారవుతున్నాయని, అటువంటి మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు అధికారులకు కోరారు. శనివారం వారు మాట్లాడుతూ ప్రతిరోజు పట్టణంలోకి 30 వేల నుండి 40 వేల వరకు రోగాల బారినపడి రోగులు ప్రైవేట్ హాస్పిటల్‌కి వస్తుంటే, ఇక్కడ ఉన్న హాస్పిటల్లో ఓ మెడికల్ మాఫియాగా తయారై, ప్రతి చిన్న జబ్బుకే టెస్టింగ్, స్కానింగులంటూ రోగుల నుండి వేలాది రూపాయలు దండుకుంటున్నారని మండిపడ్డారు. టెస్టింగ్, ల్యాబ్‌లకు, స్కానింగ్ సెంటర్‌లకు ఎలాంటి అనుమతులు లేకపోయినా ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లతో కుమ్మక్కై, విచ్చలవిడిగా నడుపుతున్నారు అని తెలిపారు. డీఎంహెచ్ఓ స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

కమీషన్లు కోసం ప్రయివేట్ డాక్టర్ల కక్కుర్తి :

జిల్లాలోని అన్ని పట్టణాలలో ఉన్న, ప్రైవేట్ డాక్టర్లు, పల్లెల్లో పనిచేసే ఆర్ఎంపి లు సవేరా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారని తెలిపారు. ప్రతిఫలంగా ప్రతి ఆపరేషన్ పెషేంట్‌కు ఛార్జ్ చేసే ఫీజ్లో 5నుండి 10 శాతం కమీషన్లు ఇస్తున్నారని తెలిపారు. ప్రతి చిన్న ఆపరేషన్ను బూతద్దంలో చూపిం చి, రోగిని భయపెట్టిమరి ఆసుపత్రికి పంపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సిటిస్కాన్, ఎమ్మార్ ఐ స్కాన్‌లో సైతం కమీషన్లు నొక్కుతున్నారని మండిపడ్డారు. రోగికి చేసే అన్ని రక్త పరీక్షల్లో పెద్ద దోపిడీ జరుగుతోందన్నారు. డాక్టర్ 50 శాతం నుండి 60 శాతం కమీషన్ తీసుకుంటున్నారని, వీటిపై క్షేత్ర స్థాయిలో ఐఏఎస్ అధికారితో విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, పాల్గొన్నారు.

సోత్రీయ భూముల్లో ఈత చెట్లపై ఫిర్యాదు

విశాలాంధ్ర-పెనుకొండ: చెర్లోపల్లి గ్రామంలోని సోత్రియం భూముల్లోని వంక పోరంబోకులోని ఈత చెట్లును పెనుకొండకు చెందిన ఈడిగ గోపి అనే వ్యక్తి దౌర్జన్యంగా తమకు ఈడిగ వారికీ సొసైటీ సంఘంనకు కౌలు రైతు వారి పట్టా ఇచ్చారు అని ఈదులు గీస్తున్నారు. వీరికి 1995 లో కౌలు పట్టా రెవిన్యూ వారు ఇచ్చారు కానీ వారు 10 సంవత్సరాలు నుండి ఈదులు గీయలేదు.. 6 నెలలు నుండి గీత గీస్తున్నారు. ప్రస్తుతం ఇది సుప్రీమ్ కోర్ట్‌లో కేసు నడుస్తున్నదని, వారు చట్టాన్ని ఉల్లంఘిస్తూ సొమ్ము చేసుకుంటూ అక్కడ చెర్లోపల్లిలోని దళిత వారిపై కేసులు పెట్టి బయపెడుతున్నారని ఏపీ రైతు కులి సంఘం, బహుజన చైతన్య వేదిక సభ్యులు శనివారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఏపీ రైతు కూలి సంఘము రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్ జిల్లా అధ్యక్షులు ఖాసీం, చెర్లోపల్లి రైతు సంఘం రైతులు రామాంజినేయులు, రామచంద్ర, శేఖరప్ప,వెంకటేష్, రామాంజి నేయులు, శెట్టి పల్లి నరసింహాలు రొద్దం బాబు, రామకృష్ణ తహసీల్దారు .. వారిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. వారు వస్తే వెంటనే సమాచారం తీసుకొని వీఆర్వోని పంపుతామని రైతులకు హామీ ఇచ్చారు.

పరీక్ష కేంద్రం మార్పుపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల కేంద్రంలో విద్యాశాఖ అధికారి సల్మాన్ రాజు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం పొట్టి శ్రీరాములు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బాబావాలి మాట్లాడుతూ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డెస్కులు లేని కారణంగా పరిక్ష కేంద్రం ప్రయివేటు పాఠశాలకు మార్చామని చెప్పారు. అయితే పాఠశాలలో గతంలో ఉన్న 250 డెస్కులు ఏమయ్యాయి అని ప్రశ్నించారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా గ్రామ పురవీధుల గుండా డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో మార్చి 3వ తేదీన ఆదివారం పోలియో కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో చిలమత్తూరు మండలం వైద్య సిబ్బంది మండల వ్యాప్తంగా 9 రూట్లలో 84బూతులలో 5000పైగా పిల్లలకు పోలియో చుక్కల వేయడానికి కార్యక్రమం చేపట్టనున్నారు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగును ఈ కార్యక్రమంలో వైద్యులు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు (మేల్) ఏఎన్ఎంలు, ఎం యల్ హెచ్ పిలు, ఆశాలు, అంగన్వాడీలు, వాలంటరీలు పాల్గొనున్నారు.

విద్యార్థులకు ఆర్థిక నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-ఎన్ పి కుంట: ఆర్థిక నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ పిచ్చయ్య పేర్కొన్నారు. శనివారం నాగార్జున ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో తలిదండ్రులు ఎక్కువ శాతం నిరక్షరాస్యులై ఉంటారని,వారికి ఆర్థిక నేరాల పట్ల జాగ్రత్త వహించేలా విద్యార్థులు,యువకులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. ఏటీఎం ద్వారా సొమ్ములు విత్ డ్రా చేసేటప్పుడు అపరిచితుల సహాయం తీసుకోరాదని, మొబైల్ ఫోన్ కి వచ్చే ఓటీపీలను ఇతరులతో పంచుకోరాదని, అలా చేస్తే సైబర్ నేరగాళ్లు తమ ఖాతాల నుండి డబ్బులను దొంగిలిస్తారని తెలిపారు.

రా కదలిరా బహిరంగ సభకు తరలిరండి

విశాలాంధ్ర-తనకల్లు: తెలుగుదేశం పార్టీ కదిరి నియోజకవర్గం అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని సరోజమ్మ కుట్టు మిషన్ సెంటర్ నందు శనివారము తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈనెల 4వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కియా కంపెనీకి ఎదురుగా రా కదలిరా బహిరంగ సభ నిర్వహించనున్నారని, మండలంలోని తెలుగుదేశం పార్టీ, జనసేనపార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ, ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, పీజీ మల్లికార్జున సోంపాలెం నాగభూషణ మాజీ ఎంపీటీసీలు మంజునాథ్, మా భాష, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలకు పకడ్బందీ చర్యలు తీసుకోండి : ఆర్డీఓ

విశాలాంధ్ర-ధర్మవరం: స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా నియోజకవర్గంలోని అధికారులు తమ విధులను నిర్వర్తించాలని ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలోని ఎన్నికలకు సంబంధించిన అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్‌లో ఎన్నికలకు సంబంధించిన వసతులు, సౌకర్యాలు అన్నీ ఉన్నాయా? లేదా? స్పష్టమైన సమాచారాన్నితో ముందుండాలని తెలిపారు. పోలింగ్ బూతులలో సౌకర్యాలు ఓటర్లకు ఓటు వేసేందుకు అనుకూలమైన వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీసులు, సూపర్వైజర్లు ఎన్నికలు విజయవంతం కావడంలో బాధ్యతతో కూడిన విధులను నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాముకుమార్, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, డీఏఓ రమేష్ బాబు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల తహసీల్దార్లు, 32 మంది సెక్టార్ ఆఫీసర్లు, 32 మంది సెక్టార్ పోలీసులు, 28 మంది సూపర్వైజర్లు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

55 మంది చిన్నారులకు ఉచితంగా వినికిడి మిషన్ పంపిణీ

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 3, మార్చి 2024

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ బాల ఆరోగ్య కేంద్రం కార్యక్రమం జిల్లా త్వరిత చికిత్స కేంద్రం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అనంతపురం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. జి.నారాయణస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ ఈబి దేవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనంతపురం వారి ఆదేశానుసారం బర్త్ డిఫెక్ట్ మాసోత్సవాన్ని శనివారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వినికిడి లోపం గల బాల బాలికలకు వారి తల్లిదండ్రులకు పుట్టుకతో వచ్చు లోపాలపై అవగాహన కల్పించి తదుపరి వినికిడి లోపం గల 55 మంది పిల్లలకు వినికిడి యంత్రాలను అందించడమైనది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. చికిత్స కేంద్రంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు పుట్టుకతో వచ్చు లోపాలను త్వరితంగా సకాలంలో గుర్తించి అవసరమైన వారికి తదుపరి చికిత్సలు వినికిడి యంత్రాలు, రిహబిలిటేషన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. కెఎస్ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... జిల్లా త్వరిత చికిత్స కేంద్రం పుట్టుకతో వచ్చు లోపాలు గల పిల్లలకు సకాలంలో చికిత్సలు అందించడం ద్వారా ఎంతో మంది పిల్లలను శాశ్వత వికలాంగులు కాకుండా నివారిస్తున్నారని పేర్కొన్నారు. ఈ

వినికిడి యంత్రాలు అందిస్తున్న వైద్యులు

కార్యక్రమం ప్రారంభమైన 2017 సంవత్సరం నుంచి ఈ చికిత్స కేంద్రంలో 3,954 పిల్లలకు వినికిడి లోప సమస్య ఉన్నట్లు గుర్తించడం జరిగింది.. అందులో బెరా పరికరం ద్వారా 1,794 మందిని, పిటిఏ పరికరం ద్వారా 1,186 మందిని, ఓఏఈ ద్వారా 974 మందిని పరీక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్. నారాయణస్వామి మాట్లాడుతూ పుట్టుకతో వినికిడి లోపం గల 454 మంది పిల్లలను గుర్తించి 55 మంది పిల్లలకు వినికిడి నివారణ యంత్రాలు ఉచితంగా అందించారు. ఐదేళ్ల లోపు వయస్సు గల 27 మంది తీవ్రమైన లోపం గల పిల్లలకు ఉచితంగా డాక్టర్. వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కాక్లియర్ ఇంప్లాంటేషన్ అనే సర్జరీ ద్వారా వినికిడి లోపాన్ని నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమానికి వినికిడి యంత్రాలను అబ్దుల్ రసూల్ ఏడీ డిజేబుల్ వెల్ఫేర్ వారు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్. యుగంధర్, జిల్లా ఎఫ్ డి పి నోడల్ ఆఫీసర్ డాక్టర్. సుజాతమ్మ మరియు డిపిఎమ్ఓ డాక్టర్. రవిశంకర్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్. కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కుష్టు మరియు క్షయ నివారణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. అనుపమ జేమ్స్, డీఈఐసి-మేనేజర్ రజిత, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్. శ్రీవిద్య, ఆడియాలజిస్ట్ గీత, స్పెషలిజికేటర్ చంద్రకళ, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదికి సన్మానం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని అడ్వకేట్ విజయ భాస్కర్ రెడ్డి ఇంటి వద్ద శనివారము విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గంగులకుంట కేశవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన సీనియర్ న్యాయవాదులు నామాల విజయభాస్కర రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కోర్టుకు వచ్చే పేద ప్రజలకు తన వంతు సహాయంగా కేసులు వాదించి పేద ప్రజలకు న్యాయం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, అలీ బాబా, మధు, మల్లెల ప్రభాకర్, వంశీ కృష్ణ యాదవ్, వినోద్ పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్స్, టీచర్స్ నూతన కార్యవర్గం...

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఐసిడిఎస్ కార్యాలయంలో పెనుకొండ అర్బన్ సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సెక్టార్ మీటింగ్‌లో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షుడ జయమ్మ, కార్యదర్శి భావమ్మ హాజరై అంగన్వాడి సమస్యలు పరిష్కారం కోసం నూతనంగా సెక్టార్ కమిటీ అధ్యక్షులు లక్ష్మీదేవి కార్యదర్శి సావిత్రమ్మను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. వీరిని యూనియన్ సభ్యులు ఎన్నుకున్నందుకు అందరూ అభినందనలు తెలిపారు. సమస్యలపై సమష్టిగా పోరాటం చేద్దామని ప్రతిన బూనారు.

మంచినీటి వాటర్ ట్యాంక్ ప్రారంభం

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని చింతలాయపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, శివ రామిరెడ్డి చేతుల మీదగా శనివారం ప్రారంభించారు, ముందుగా వాటర్ ట్యాంకు ప్రారంభించడానికి విచ్చేసిన బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, శివరామిరెడ్డిలకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతూ పూలమాల శాలువాలతో సత్కరించారు. అనంతరం వాటర్ ట్యాంక్‌ను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. గ్రామంలో 5ట్యాంక్‌లను ఏర్పాటు చేశామని మరిన్ని ట్యాంకులు ఏర్పాటు చేసి నీటి ఎద్దడి లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

శివస్వాముల శ్రీశైల యాత్ర

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రం బస్టాండ్ దగ్గర ఉన్న శివాలయంలో గత 41 రోజులుగా శివస్తుతి చేసిన శివ మాలధారులు శనివారం శ్రీశైల పుణ్యక్షేత్రం బయలుదేరి వెళ్లారు. ఎంపీపీ బొంబాయి ఉమాదేవి,మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు శివస్వాములకు పండ్లు ఫలహారాలను అందించారు శ్రీశైల పుణ్యక్షేత్రానికి వెళ్లిన వారిలో ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, ఆది, విజయ్ తదితరులు ఉన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: గొనెహాల్ గ్రామంలో శనివారం డాక్టర్ గీత భార్గవి ఆదేశానుసారం " నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు " అన్న నినాదంతో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సం" వయస్సు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ,పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని, దీనికి ప్రజలు ,ప్రజాప్రతి నిధులు సహకరించాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో హెచ్ ఎం కాళిదాసు, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, ఎంఎల్ఎచ్‌పి గౌతమి, ఆశలు లావణ్య, సరళ పాల్గొన్నారు.

పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోండి...

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ సౌందర్య ఆధ్వర్యంలో పల్స్ పోలియో పై ఏఎన్ఎం లకు ఆశా వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు రెండు చుక్కలు పల్స్ పోలియో చుక్కల ను వెయ్యాలని, అలాగే మండలంలోని ప్రజలు అంగన్వాడి సెంటర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని మీ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఈహెచ్ఓలు ఖాలందర్ భాష, మెడికల్ స్టాప్ రవి, మన్నూరప్ప, ఏఎన్ఎం పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: పెన్నాహెూబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయ మానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

రా కదలిరా సభను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర- ఆత్మకూరు: తేదీన పెనుగొండలో జరగనున్న సభను విజయవంతం చేద్దామని ఆత్మకూరు మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆత్మకూరు టిడిపి కార్యాలయంలో శనివారం వారు మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడ్డారన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి చంద్రబాబును సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు.

సభకు పెద్దఎత్తున తరలిరండి..

విశాలాంధ్ర-పెనుకొండ: తెలుగుదేశం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన సాయంత్రం 3 గంటలకు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కియా కంపెనీకి ఎదురుగా రా కదలిరా బహి రంగ సభ ఉంటుందని, కావున నియోజవర్గం నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు విచ్చేసి సభను విజయవంతం చేద్దామని కోరారుమాధవ నాయుడు, మాజీ జడ్పిటిసి నారాయణస్వామి, మాజీ జెడ్పీటీసీ వెంకటరమణ, బాలకృష్ణ చౌదరి ఉత్తమ్‌రెడ్డి, ఆంజనేయులు రంగప్ప, నరసింహులు నరసింహులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలోని 8వ వార్డులో భజన మందిరం వద్ద రూ.7 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణానికి శనివారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైస్సార్సీపీ ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ పట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ లలిత, ఉప సర్పంచి వన్నప్ప, వైసిపి నాయకులు బసవరాజు, చంద్రమ్మ, ఓబన్న, అసిఫ్, వేమన్న, కో అప్షన్ సలీమ్ పాల్గొన్నారు.

అన్నదాన సత్రానికి విరాళం

విశాలాంధ్ర-లేపాక్షి : లేపాక్షిలోని దుర్గ వీరభద్రస్వామి దేవాలయంకు సమీపంలో నూతనంగా నిర్మించిన అన్నదాన సత్రం నిర్వహణకు లేపాక్షికి చెందిన మఠం విశ్వనాథ్ మనవడు జీవాన్స్ ఆరాధ్య పుట్టినరోజు పురస్కరించుకని శనివారం రూ.25 వేలు విరాళంను కమిటి సభ్యులకు అందజేశారు. కమిటీ సభ్యులు వారికి శాలువతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారికి ఆ దుర్గా వీరభద్ర స్వాముల ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు..

ఆలయ కమిటీ చైర్మన్‌కు సన్మానం

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి దుర్గా వీరభద్ర స్వామి ఆలయ కమిటి చైర్మన్ కరణం రామానందం లేపాక్షి మండల రెడ్డి జేఏసీ కమిటి సభ్యులు ఆదివారం ఉదయం సన్మానించారు. ఆయనకు పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. అనంతరం దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని నాయకుల ఆయన కోరగా అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ సంఘం నాయకులు అంజినరెడ్డి, వెంకటేశరెడ్డి, బోర్ల అంజినరెడ్డి, సుబ్బారెడ్డి, రాజారెడ్డి,శ్రీనివాసరెడ్డి, రాజశేఖరెడ్డి వెంకట్రామిరెడ్డిపాల్గొన్నారు.

రహదారికి మరమ్మత్తులు

విశాలాంధ్ర-తాడిపత్రి: అనంతపురం వెళ్లే రహదారి గుంతలు పడడంతో ఎమ్మెల్యే చొరవతో మరమ్మతులు చేయించారని విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గంగులకుంట కేశవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కోర్టు వద్ద శ్రీనివాసపురం పెట్రోల్ బంక్, ఫ్లైఓవర్ దగ్గర అనంత పురంకు వెళ్లే రహదారి గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే అధికారులకు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. దీంతో ఆర్అండ్‌బి అధికారులు గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు చేయించి వాహనదారుల కష్టాలను తీర్చారని చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పేరం ప్రతాప్ రెడ్డి, పల్లె వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణం 11వ వార్డులో నివాసం ఉంటున్న ఒక వ్యక్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకుని ఆర్థిక ఇబ్బందులతో ఉండడంతో పయ్యావుల సోదరుల సహకారంతో కుటుంబానికి రూ.5వేలు నగదుతో పాటు కిరాణా సరుకులును శనివారం అందించినట్లు టీడీపీ నాయకులు రాజేష్, పల్లి నర్సింలు,ప్రభాకర్, ప్రతాప్ బీరే శేఖర్, వడ్డే లాలు స్వామి తెలిపారు.

టీడీపీ కార్యకర్తకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-పామిడి: గుంతకల్ పట్టణ పరిధిలోని తెదేపా క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ఆయన కుమారుడు యువ నాయకులు ఆర్. ధర్మ తేజ గౌడ్ పామిడి మండలంలోని రామగిరి చెందిన టీడీపీ కార్యకర్త వడ్డే సురేష్ జీ.కొట్టాల గ్రామానికి టీడీపీ కార్యకర్త శివ నంద ప్రమాదవశాస్తూ మరణించారు. వారి కుటుంబ సభ్యులకు ధర్మతేజ గౌడ్ క్యాంప్ కార్యాలయంలో ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున అందజేసి అధికారం చేపట్టిన వెంటనే అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

మరోసారి సీఎం జగన్, విశ్వేశ్వర రెడ్డి ఎమ్మెల్యే కావాలని పాదయాత్ర

విశాలాంధ్ర-ఉరవకొండ: సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మరో సారి ముఖ్యమంత్రి కావాలని ఉరవకొండ నియోజకవర్గంలో విశ్వేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అభిమాని శ్రీనివాసులురెడ్డి శనివారం పెన్నహెూబిలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయం నుంచి కసా పురం ఆంజనేయస్వామి దేవాలయం వరకు పాదయాత్ర ప్రారంభించారు. ముందుగా పెన్నహెూబిలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్ర కార్యక్రమాన్ని విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి భువనేశ్వరి ప్రారంభించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-యాడికి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. యాడికి మండలంరాయలచెరువు గ్రామంలో యాడికి మండల వైసీపీ నాయకులతో కలిసి శనివారం ఇంటింటికి తిరుగుతూ ప్రజల యోగక్షేమాలను జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించారు.

యాడికి బాబు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-యాడికి: యాడికి మాజీ ఎంపీపీ కీర్తి శేషులు రూపునేని బాలాజీ చంద్రశేఖర చౌదరి (యాడికి బాబు) 54వ జయంతి వేడుకలను యాడికి మండలంరాయలచెరువు గ్రామంలో గల లీలావతి వృద్ధాశ్రమంలో బాబు అభిమానులు, తెలుగుదేశం నాయకులు ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు కేక్ కట్ చేశారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు మరియు తేజ ఉమెన్స్ కుట్టుమిషన్ మహిళలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో టీడీపీ నాయకులు పచ్చా నారాయణ స్వామి, టిడిపి బీసీసెల్ అధ్యక్షుడు నీలకంఠ, ఐటీడీపీ అధ్యక్షుడు నరసింహ చౌదరి, యువత ఉపాధ్యక్షుడు నారాయణస్వామి పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలపై ఒక్కరోజు శిక్షణా..

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : జిల్లా విద్యాశాఖ అధికారి బి. వరలక్ష్మీ అధ్యక్షతన ఓపెన్ స్కూల్ పదోవ తరగతి మరియూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 2024. సంబంధించిన చీఫ్ మరియూ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. 10 వ తరగతి కి 5 ఎగ్జామ్స్ సెంటర్లు యందు 955 మంది విద్యార్థులు మరియు ఇంటర్ ఎగ్జామ్స్ కి 12 సెంటర్లు యందు 2794 మంది పరీక్షాలకు హాజరు అవుతారని ఏసీ హెచ్.గోవింద్ నాయక్ తెలిపారు.ఈ సమావేశంలో డిఈసి మెంబెర్స్ వి. లింగా నాయక్,డి.లక్ష్మీనారాయణ, పురుషోత్తం బాబు డిసిఈబి సెక్రటరీ, కె.ఓబుళపతి పాల్గొన్నారు.

చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేద్దాం..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలోని కియా పరిశ్రమ వద్ద 4వ తేదీ జరిగే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రా కదలిరా కార్యక్రమాన్ని బహిరంగ సభ సమావేశాన్ని విజయవంతం చేయాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి కె.పార్థసారథి ఆయనతో పాటుగా తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి...

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని వేములపాడు, రాయలచెరువు ప్రధాన రహదారి సమీపంలో ఉన్న మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) లో ఆరవ తరగతి ప్రవేశానికై నేటి నుండి ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మారుతి ఓ ప్రకటనలో తెలిపారు. నేటి నుండి మార్చి 31 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.కాగా వచ్చేనెల ఏప్రిల్ 21 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మండలాల్లో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఐదవ తరగతి సిలబస్ తో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరీక్షలలో బిసి అభ్యర్థులు 35 మార్కులు, ఎస్సీ ,ఎస్టీ అభ్యర్థులు 30 మార్కులు సాధించాల్సి ఉంటుందని అన్నారు. వివరాలకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను సంప్రదించవచ్చునని తెలిపారు.

రూ.30 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఎన్ పి కుంట: మండల పరిధిలోని ఎన్ రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన రంజాన్ వలి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కదిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త బిఎస్ మాక్బూల్‌అహ్మద్ తనయుడు అఖీల్ శనివారం వైసిపిమండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే స్థానిక సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జి.పుల్లారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సుబహాన్, సీనియర్ నాయకుడు శామీర్ భాష, మాజీ మండల కన్వీనర్ బాబా ఫక్రుద్దీన్, గ్రామ కన్వీనర్ అస్లాం, శ్రీరాములు, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర-ఎన్ పికుంట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం పల్స్ పోలియో కార్యక్రమంపై పాఠశాల విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పోలియో కేంద్రాలతో పాటు బస్టాండ్ ఆవరణములో,ముఖ్య ప్రదేశాల్లో పోలియో చుక్కల సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఆసియా, ఆనంద్ వర్ధన్, పిహెచ్ఎన్ శాంతమ్మ, సూపర్వైజర్ మహేశ్వర్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, సచివాలయ ఏయన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

టీడీపీలో దళితుల చేరిక..

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: దళిత, గిరిజనులు తమ వైపే ఉన్నారని వైసీపీ ప్రభుత్వం భ్రమలో ఉందని.. కానీ వారు టీడీపీ వైపు చూస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరు పంచాయతీ పరిధిలోని కురుగుండ్ల కాలనీలో ఉన్న వైసీపీకి చెందిన దళితులు వెంకటాపురంలోని మాజీ మంత్రి నివాసంలో పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పారు. పార్టీలో చేరిన వారిలో సాయి, నారాయణ, ప్రకాష్, హరి, మాధవయ్య, మూర్తి, శివ, గంగరత్నమ్మ, పెద్దక్క, ఆంజనేయులు వారి కుటుంబసభ్యులు పార్టీలోకి చేరారు. వైసీపీలో దళితులకు ఏమాత్రం ప్రాధాన్యత లేదని ఈ సందర్భంగా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ఎలాంటి మేలు చేయకపోగా.. కనీస గౌరవం ఇవ్వలేదని అందుకే టీడీపీలోకి చేరినట్టు చెప్పారు. పరిటాల సునీత అందర్నీ ఒకే రకంగా చూస్తారని.. అభిప్రాయపడ్డారు. మరోవైపు సునీత మాట్లాడుతూ దళితులు వైసీపీ వెంట ఉన్నారన్నది కేవలం ప్రచారం మాత్రమేనన్నారు. వాస్తవంగా ఈ ప్రభుత్వంలో అత్యంత ఎక్కువగా బాధింపపడింది.. దాడులకు గురైంది దళితులేనన్నారు. సీఎం జగన్ రెడ్డి మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. వైసీపీకి బుద్ధి చెప్పేందుకు రాష్ట్రంలో దళితులంతా సిద్ధంగా ఉన్నారన్నారు.

ఆపదలో ఉన్న బాలుడికి అండ

విశాలాంధ్ర-మడకశిర : ఆపదలో ఉన్న ఓ బాలుడికి స్థానిక కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర అండగా నిలబడి ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడంతో ప్రభుత్వం ఆ బాలుడికి రూ 10వేలు పింఛన్ అందించడంతో ఆ బాలుడి కుటుంబ సభ్యులు కౌన్సిలర్ తో పాటు, ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మడకశిర నగరపంచాయతీ లోని 17వ వార్డు పాత ఎస్సీ కాలనిలో నివాసం ఉంటున్న దళిత హనుమంతరాయప్ప కుమారుడు అఖిల్(16) ఆరేళ్లుగా తలసేమియా వ్యాధితో బాధపడుతుండేవాడు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామితో పాటు, అధికారులు, స్థానిక కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర 17వ వార్డులో పర్యటించగా అఖిల్ అనే బాలుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి అసలైన విషయం తీసుకువెళ్లగా స్పందించి సహాయం చేశారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర-ఉరవకొండ: చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసీపీ పార్టీ పాలన పట్ల ప్రజలు విసిగి చెందారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఘనంగా వినికిడి దినోత్సవం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: "వినికిడి.. సమస్త ప్రాణ కోటికి భగవంతుడు ఇచ్చిన ఓ అద్భుతమైన వరం. దాని సాయంతోనే మన చుట్టూ ఏం జరుగుతోందో కళ్లు మూసుకుని కూడా తెలుసుకోవచ్చు. మన మనసు ప్రతిస్పందించాలంటే కంటితో చూడాలి లేదా చెవులతో వినాలి. కొందరికి ఈ వినికిడి సామర్థ్యం పుట్టుకతోనే ఉండదు. అలాంటివారిని అలాగే వదిలేయకుండా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేయిస్తే, బ్రహ్మాండంగా వినగలగడమే కాకుండా, చక్కగా మాట్లాడే అవకాశం కూడా వస్తుంది" అని డాక్టర్ రాఘవేంద్రరెడ్డి తెలిపారు. అనంతపుర కిమ్స్ సవీరా ఆస్పత్రిలో కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స నిపుణుడైన ఆయన ఆధ్వర్యంలో ఇప్పటివరకు 26 మందికి పూర్తి ఉచితంగా ఈ ఆపరేషన్లు చేశారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా శనివారం ఆస్పత్రి ప్రాంగణంలో ఈ పిల్లలందరితో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో పిల్లలంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. డాక్టర్ రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ...ఈ శస్త్రచికిత్సలకు రూ. 10 లక్షల నుంచి 20 లక్షల వరకు ఖర్చవుతుందని, అయితే ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, అడిప్ లాంటి పథకాల ద్వారా వీటిని పూర్తి ఉచితంగా చేశామని చెప్పారు. రెండు సంవత్సరాల స్పీచ్ థెరపీ కూడా ఉచితంగా ఇస్తున్నామన్నారు. అప్పటివరకు మూగ, చెవిటి పిల్లలు చక్కగా మాట్లాడగలుగుతున్నట్లు వివరించారు.

నేటి పల్స్ పోలియోను చేయండి

విశాలాంధ్ర-కూడేరు: నేటి పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కూడేరు వైద్యాధికారులు లక్ష్మీనారాయణ, పి.కృష్ణాసౌమ్యరెడ్డి ఆధ్వర్యంలో బూత్ లెవెల్ టీం సభ్యులకు. శనివారం పల్స్ పోలియోపై ట్రైనింగ్ ఇచ్చా రు. బస్టాండ్ సర్కిలలో మానవహారంగా ఏర్పడి 0-5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని నినదించారు.